


రాధామాధవ్ మూవీస్

స్త్రీ గౌరవం

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
యస్.యస్. దేవదాస్

నటీ నటులు

కృష్ణంరాజు, చంద్రమోహన్, రా జ బా బు,

డా॥ ప్రభాకర్‌రెడ్డి, అల్లు రామలింగయ్య,

పొట్టి ప్రసాద్, జి. ఎన్. స్వామి,

కీ. శే. రామచంద్రరావు,

మలేషియా మహాలింగం, రామకృష్ణ

శ్రీమతి దేవిక, వెన్నిరాడై నిర్మల, హాలం, ఝాన్సీ.

సువర్ణ, సంధ్యారాణి, సూర్యకళ మొ॥ వారు

అ తి థి న టి :

పం డ రీ బా యి

*

స్క్రీన్‌ప్లే & దర్శకత్వం :

ఎస్. ఎస్. దేవదాస్

మాటలు : జూనియర్ సముద్రాల

సంగీతం : వి. కుమార్

పాటలు : డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు

వెల : 15 పైసలు

కథా సంగ్రహం

నా పేరు జానకి।

ఆడదాని జీవితం అరిటాకులాంటిది. అరిటాకువెళ్ళి ముల్లుమీదపడ్డా ముల్లు వెళ్ళి అరిటాకుమీద పడ్డా అరిటాకుకే నష్టం.

అలాంటి అతి సున్నితమైన ఆడదాని జీవితంలో ఒక దుర్ఘటన జరిగితే సంఘంలో తమ గౌరవం నిలుపుకోవడంకోసం ఎంతమంది స్త్రీలు ఎలా బలియైపోతున్నారో నా కుటుంబ కథ వింటే మీకే తెలుస్తుంది.

మావారు ఒక సి. ఐ. డి. ఆఫీసరు. రాధ అనే నాకొక చెల్లి వుంది. దాన్ని గురించి ఎలా చెప్పాలో నాకే అర్థం కావటంలేదు. అది పసిపిల్ల కాదు. కన్నె వయసు పిల్లే, కాని ఆ వయసుకు తగ్గ గుణాలేవీ దానికిలేవు।

దాని వయసుకంటె చిన్న పిల్లలతో రోడ్డుమీద ఆడుకొనేది. అలా ఆడకూడదని మావారు దాన్ని మందలించారు. ఒకసారి కోపం ఆగకకొట్టారు కూడా! అందుకని చిన్న పిల్లలతో మాట్లాడడం మానేసి పెద్దవాళ్ళతో ఆడామగా విచక్షణ లేకుండా చనువుగా ప్రవర్తించేది।

అలా చనువుగా ప్రవర్తించడంలో మా ఫామిలీ డాక్టరుగారి అబ్బాయి మనోహర్‌తోనూ, నా మరది మధు స్నేహితుడైన మోహన్‌తోనూ దానికి స్నేహం ఏర్పడింది. తనకు కాబోయే భార్యకదాని నా మరది మధుకూడా రాధతో చనువుగా వుంటూ వుండేవాడు.

వయస్సుకు వచ్చిన పిల్ల ఇలా మగవాళ్ళతో చనువుగా వుండకూడదని మందలించానే గాని, గారాబం కొద్ది దాన్ని పూర్తిగా అదుపులో పెట్టకుండా నిర్లక్ష్యం చేశాను.

మా ఫామిలీ డాక్టరు "నీ చెల్లెలు గర్భవతి" అనే పిడుగు లాంటి వార్త చెప్పినప్పుడు నా నిర్లక్ష్యం ఎటువంటి విపరీత పరిణామాలకు దారి తీసిందో అర్థం చేసుకోగలిగాను !

ఈ పరిస్థితిలో నెత్తీ, నోరూ బాదుకొన్నా జరిగేదేమీ లేదు కనుక దీనికి కారకులెవరో తెలుసుకుంటే ఆ అపవాదు నుంచి నా చెల్లెల్ని తప్పించవచ్చని అతనెవరో చెప్పమని అడిగాను : ఎలా జరిగిందో తనకే తెలియదని ఏడ్చిందా అభాగ్యురాలు !

ఇప్పుడు నేనేం చెయ్యడం ? జీవితంలో పరువు ప్రతిష్ఠలే ప్రాణం కంటే ఎక్కువగా భావించే నా భర్త కేమని సమాధానం చెప్పడం ?

సమాజంలో 'స్త్రీ గౌరవం' నిలుపుకోవడం కోసం, బాధ్యత గల ఇల్లాలుగా నా మెట్టినింటి పరువు ప్రతిష్ఠలు కాపాడుకోవడం కోసం, నా చెల్లెలు కనబోయే బిడ్డకి నేనే తల్లినని లోకానికి అబద్ధం చెప్పడానికి తెగించాను !

ఫలితం——?

దీని ముగింపేవిటో మీరే వచ్చి 'స్త్రీ గౌరవం' చూసి తెలుసుకోండి!

మీ

జానకి.

పాటలు

పాట నెం. 1

రచన : డా॥ సి. నారాయణరెడ్డి, పాడినవారు : పి. సుశీల

పల్లవి : పాపా! చిన్నిపాపా!
పదహారేళ్ళ పసిపాపా
నిదురపో నీవూ ఈ బొమ్మలాగా
నేను జోల పాడేను అమ్మలాగా ॥పాపా॥

చరణం : పువ్వులా వికసించెను నీ వయసు!
కానీ మొగ్గలాంటిదే నమ్మా నీ మనసు!
తమ్ములు ఎవరో? తుమ్మెదలెవరో?
తెలియని నీ పసితనం ఆ దేవునికే తెలుసు! ॥పాపా॥

చరణం : విరబూసే నీ కనులకు
వెన్నెల నౌతానమ్మా చెల్లీ
అరమూసే ఆ కనులకు నిద్దుర నౌతానమ్మా లాలీ! లాలీ! లాలీ!
అక్కయ్య దీవనే చెల్లికి రక్ష!
ఆ పైన మనకుంది శ్రీరామ రక్ష! ॥పాపా॥

పాట నెం. 2

పాడినవారు :

రచన : డా॥ సి. నారాయణరెడ్డి. యస్.పి. బాలసుబ్రమణ్యం

పల్లవి : ఏ గాజుల సవ్వడి విన్నా

నీ నవ్వులె అనుకున్నా ।

ఏ అందెల సందడి విన్నా ।

నీ అడుగులే అనుకొన్నా

నీ అడుగులే అనుకొన్నా । ॥ఏ గాజుల॥

చరణం : నీ చల్లని నవ్వులు సోకితే । మల్లెపూలకే తెల్లదనం

నీ నున్నని బుగ్గలు తాకితే । గులాబీలకే ఎర్రదనం

ఏ మబ్బు ముసిరినా

నీ వయసే అనుకొన్నా

ఏ మెరుపు మెరిసినా । నీ సొగసే అనుకున్నా । ॥ఏ గాజుల॥

చరణం : నీ వెన్నెల చూపులు విసిరితే

నా యెదలో వెచ్చదనం

నా తోడుగ నీవే సాగితే

బ్రతుకంతా పచ్చదనం

నీ నీలికళ్ళలో । నా నీడ చూస్తున్నా ।

ఏనాటికైనా నీవే నా దానివనుకొన్నా । ॥ఏ గాజుల॥

పాట నెం. 3

రచన : కొసరాజు. పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, స్వర్ణ.

రాణి : నీ సోకు చూసామె బుల్లెమ్మా!
వేషమ్ము బాగుందె ఎల్లమ్మా!
దిష్టొస్తాదో యేమో చూడమ్మా
సిగ్గేల పడతావు చిలకమ్మా! ॥నీ సోకు॥

ఊరంత చుక్కబొట్టు
గంగమ్మలాగ జుట్టు
జే జెమ్మలాగ కట్టు
చూస్తేనే రోతబుట్టు
మాట్లాడవేమిటే మట్టిబొమ్మా!
గుడ్లగూబల్లే వున్నావు బుట్టబొమ్మా! ॥నీ సోకు॥

ఏ వూరు సంతలోది ఈ పరికిణీ
ఎంత పెట్టి కొన్నావు ఈ ఓణీ
ఓ పల్లెటూరి రాణి
అచ్చంగ పాతబాణి
అసలైన రంగసాని
ఓ హో హో నాపసాని

పండక్కి దాచుకో నీ కులుకూ
పదిమంది చూస్తారూ నీ తళుకూ
ఏడదెచ్చుకున్నావె ఒయ్యారం
ఎరువిస్తావా నాకు సింగారం ॥నీ సోకు॥

మోహన్ : హేయ్ : గబ్బిలాయిలూ, తగ్గండెహే : తగ్గండి।

హేయ్ ! నీ షోకు చూసామె బుల్లెమ్మా ।
వేషమ్మా బాగుందె ఎల్లమ్మా ।
దిష్టొస్తాదో ఏమో చూడమ్మా ।
గంతులేస్తావేందే కాకమ్మా ।
సగమైనలేని బొట్టు ।
విరబోసుకున్న జుట్టు ।
దొరసానిలాగ కట్టు ।
చూస్తేనే రోతబుట్టు ।
మాట్టాడవేమిటే మరబొమ్మా ।
గుడ్లగూబల్లే వున్నావు బుట్టబొమ్మా । ॥నీ షోకు॥

చంకదాక పరుగెత్తు జాకెట్టు
మగ ఆడ తెలియని మోడల్ కట్టు
అమ్మాయికన్న నీవు
బ్యూటీగ ఏమీ లేవూ !
ప ప ప్ప ప్ప ప ప్ప ప ప్ప
ఏవమ్మ నీ గొప్ప ॥పండక్కి॥

అయ్యో ! ఫ్యాషన్‌తోనే నీవు
పుట్టుకొచ్చావా ?
లండన్‌లో నుండి ఇపుడె దిగి వచ్చావా
అద్దంలో చూసుకో నీ సొగసు
ఎలాగ వున్నావో నీకే తెలుసు । ॥నీ షోకు॥

పాట నెం. 4

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : పి. సుశీల

పల్లవి : అమ్మ మనసెంత కమ్మనిదో
ఆమె కలలెంత విలువైనవో
కన్నవారికి తెలుసూ
ఈ చిన్ని నాన్నకు తెలుసూ ॥అమ్మ॥

చరణం : ఆకాశంలో పుట్టిన చంద్రుడు
అవనినే వెలిగించడా ।
దేవకి కడుపున పుట్టిన కృష్ణుడు
యశోదనే అలరించడా ।
ఏకడుపున బుట్టినా
ఏ ఒడిలో పెరిగినా
తనయుడు పేరొందినచాలు
తల్లికదే పదివేలు ॥అమ్మ॥

చరణం : పున్నమి జాబిలి చూడగానే
పొంగిపోవును సాగరం
లేగదూడను చూడగానే
ఆగదు గోమాత హృదయం
ప్రతితల్లికి అది సహజం
ఆ మమతే అతి మధురం
ఐనా । అది హద్దుదాటితే
లేదెవరికీ ఆనందం. ॥అమ్మ॥

ఏ పూల పొదల చాటున
ఎన్ని ముళ్ళు దాగున్నా
ఏ చూపు తెరల మాటున
ఏ నాగులు బుసకొడుతున్నా
చిన్ని బాబూ మోము చూసి
అన్నీ మరచిపోవాలి !
ఎంత చేదు బాధలైనా
గొంతుకలో దాచాలి.

సాంకేతిక నిపుణులు

కథ	:	ఆర్. యమ్. కర్లైజ్ఞానం
మాటలు	:	జూనియర్ సముద్రాల
పాటలు	:	డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు.
సంగీతం	:	వి. కుమార్
నేపథ్యగానం	:	పి. సుశీల, ఎస్.పి. బాలసుబ్రమణ్యాం, స్వర్ణ
ఛాయాగ్రహణం	:	ఎమ్. కృష్ణస్వామి
కళ	:	అనంతరామ్
మేకప్	:	జయకృష్ణ
స్టిల్సు	:	ఎ. సిమ్మయ్య & ఆనంద్
ప్రొడక్షన్ నిర్వహణ	:	కె. ఎస్. నాగేశ్వరరావు
నృత్యాలు	:	సుందరం, మధురై రాము
ప్రెస్ రిలేషన్	:	మాగాపు రామన్
సహకార దర్శకులు	:	యోగానంద్, లక్ష్మణరావు, సిహెచ్. శ్రీనివాసరావు


సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

అనిల్ ప్రభాస్ ఎంటర్ప్రైజస్

విడుదల:

నవయుగ

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు విజయవాడ-520001.



రాధామాధవ్ మూవీస్

స్త్రీ గౌరవం

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం

యస్.యస్.దేవదాస్

... ఎంటర్ ప్రైజెస్